
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట

## ధ్వజస్థంభం మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల టౌన్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో 25వ వార్డులో శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభం మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌లకు కౌన్సిలర్, వీధి ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం ధ్వజస్థంభం విగ్రహ ప్రతిష్ట చేసిన సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడాలని, హిందువులు గర్వంగా జీవించాలని ప్రతి వార్డులో బడి,గుడి ఉండాలని అన్నారు. దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవున్ని వార్డులో పూజించడం వల్ల శాంతి నెలకొల్పి అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. దైవానుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం, గద్వాల పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రజలందరు, రైతులు పాడిపరిశ్రమ పరంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే, ఛైర్మన్‌లను కౌన్సిలర్ మహేష్ శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మహేష్, మురళి, నాగిరెడ్డి, శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, ఎస్‌విఆర్ రాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు, కళాశాల క్యాంటిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# అన్ని అంగులతో... అభివృద్ధి..!

- వచ్చే బడ్జెట్లో మరిన్ని నిధులు తీసుకొస్తాం
- పాలమూరు యూనివర్సిటీలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు
- విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 18 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటీలకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని హంగులతో యూనివర్సిటీలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి వద్ద ఉన్న పాలమూరు విశ్వవిద్యాలయంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న విశ్వవిద్యాలయం క్యాంటిన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయంలో అన్నిరకాల భవనాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ఇదివరకే రూ. 59 కోట్లలో పనులు చేపట్టడం జరిగిందని, ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయని, రానున్న 5 నెలల్లో పూర్తవుతాయని తెలిపారు. అదేవిధంగా లా, ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయడం, ఇతర అభివృద్ధి పనుల కోసం రానున్న బడ్జెట్‌లో మరిన్ని నిధులు తీసుకొస్తామని, ఇందుకుగాను యూనివర్సిటీ అధికారులు ప్రతిపాదన రూపొందించాలని ఆదేశించారు. గతంలో బండమీదిపల్లికి ఎలాంటి గుర్తింపు ఉండేది కాదని, పాలమూరు విశ్వవిద్యాలయం వచ్చిన -మిగతా2లో..



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు బొకే అందజేసి స్వాగతం పలుకుతున్న దృశ్యం



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు బొకే అందజేసి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ..

## - అలంకరరణలో దర్శనమిచ్చిన స్వామివారు



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరి నామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

- మిగతా2లో..

# దేశంలో రైతు ప్రభుత్వం అధికారంలోకి రావాలి..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల నిర్దిష్టమైన విధివిధానం లేదు..
దేశంలోనే అతి పెద్ద వేరుశనగ మార్కెట్‌గా వనపర్తి..
అంతర్జాతీయంగా ఇక్కడి పల్లీకి అత్యధిక డిమాండ్..
రైతును రాజుగా చూడాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష..
దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన బీఆర్ఎస్ సర్కారు..
వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి..
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా ఎన్నికైన పలుస రమేష్ గౌడ్‌ను అభినందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గా ఎన్నికైన టి.బాలీశ్వర్ రెడ్డి ని అభినందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** దేశంలోని రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఛైర్మెన్ పలుస రమేష్ గౌడ్, వైస్ ఛైర్మెన్ టి.బాలీశ్వర్ రెడ్డి, డైరెక్టర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పాలకవర్గాన్ని, రైతులను ఉద్దేశించి మాటాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల నిర్దిష్టమైన విధివిధానం లేకపోవడం బాధాకరమని ఎరువుల సబ్సిడీలో పెద్దఎత్తున కోత విధించడం పంటల కొనుగోలులో నిర్లక్ష్యం, వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడే డీజీల్, పెట్రోల్ ధరలను భారీగా పెంచడం వల్ల వ్యవసాయం లో అన్యాహంగా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో వ్యవసాయ హక్కుల విధానాలను అమలు చేయడం వల్ల ఎంతో ఉత్తమైన ఫలితాలు సాధించగలిగామని దేశంలోని అన్ని రాష్ట్రాల రైతులు తెలంగాణ రైతాంగం వైపు ఇక్కడ అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను ఆసక్తిగా చూస్తున్నారని ఇలాంటి పథకాలు దేశ వ్యాప్తంగా అమలయ్యే విధంగా రైతులు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని రైతుల అభివృద్దే లక్ష్యంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో 60%మంది ఆధారపంట, వ్యవసాయ రంగం బలోపేతం ఐతే దేశంలోనే అత్యధిక జనాభాకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని గుర్తు చేశారు. గతంలో వ్యవసాయాన్ని దండగ అన్న ప్రతిపక్షాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను చూసి నివ్వెరపోతున్నారన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు 100% పంటల కొనుగోళ్లతో రైతుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని రైతు బంధు, రైతు భీమా, 24గంటల ఉచిత విద్యుత్, సాగునీటి కల్పన తో రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆయన గుర్తు చేశారు. 8ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో అదనంగా కోటిఎకరాలు సాగవుతూ వచ్చిందని సాగునీటిరాకతో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందన్నారు. రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని మంత్రి అన్నారు. జిల్లాలో పండించే వేరుశనగ పంటకు దేశంలోనే - మిగతా2లో..

# నేషనల్స్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ప్రశాంతం

## డీఈఓ గోవిందరాజులు



పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబరు 18 ప్రభాతవార్త :** ప్రతిభ ఉండి,ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) కింద ఆర్థికంగా ఎన్ఎంఎంఎస్ రాత పరీక్ష ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలల్లో రాతపరీక్ష విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రతిభ స్కాలర్‌షిప్ పరీక్షా కేంద్రాలను డీఈఓ గోవిందరాజులు,ఏసి రాజశేఖర్‌రావులు సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. 824 మంది విద్యార్థులకు గాను నేటి ప్రతిభ పరీక్షకు 802 మంది విద్యార్థులు హాజరయ్యారు. 22 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి, పరీక్షలు సజావుగా నిర్వహించామని డీఈఓ తెలిపారు.

# మిల్లర్ల మాయాజాలం..

ఆంధ్రప్రదేశ్ రేషన్ బియ్యం తెలంగాణ లోని మిల్లులకు అక్రమ రవాణా..
వనపర్తి వాసవి రైస్ మిల్ లో 290 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు..
మిల్లు యాజమాన్యం భానురు నాగేంద్రం, లారీ డ్రైవర్,ఓనర్ లపై కేసు నమోదు లారీ సీజ్..



పోలీసులు అదుపులోకి తీసుకున్న రేషన్ బియ్యం లారీ

**వనపర్తి క్రైమ్,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** ప్రభుత్వం సీఎమ్మార్ కోసం మిల్లులకు కేటాయిస్తున్న వరి ధాన్యాన్ని అక్రమ మార్గంలో ఇతర రాష్ట్రాలకు విక్రయించిన కొందరు మిల్లర్లు అదే పద్దతిలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తూ సీఎమ్ఆర్ రూపంలో తెలంగాణ పౌరసరఫరాల సంస్థకు, ఎఫ్‌సీఐ కి అంటకడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం - మిగతా2లో..

# మహబూబ్‌నగర్ పట్టణంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..!

పథకాల కింద రూ. 62 కోట్ల 80లక్షలు పంపిణీ
ఆసరా పెన్షన్ల కింద రూ. 407 కోట్లు ఇచ్చాం
రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి శ్రీనివాస్‌గౌడ్



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లా దశ, దిశను మారుస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పట్టణంలోని 387 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్దిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ గతంలో ఎవరు పట్టణాభివృద్ధికి కూడా ఇన్ని నిధులు వెచ్చించి ఉండరని, అలాంటిది తెలంగాణ ప్రభుత్వం అధికారంలోక వచ్చాక పేద ప్రజల పిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల కింద 62 కోట్ల 80 లక్షల రూపాయలను ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఆసరా పెన్షన్ల కింద 407 కోట్లు పంపిణీ చేశామని, వీటితో పాటు, సబ్సిడి రుణాలు, పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో మహబూబ్‌నగర్‌లో 12 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, ట్యాంకర్ల దగ్గర ప్రజలు మంచినీటి కోసం ప్రతిరోజు పోరాటం చేసే వారని, అలాంటిది తెలంగాణ వచ్చిన తర్వాత తాగునీటి సమస్య లేకుండా చేశామని, ప్రతిరోజు తాగునీరు ఇస్తున్నామని తెలిపారు. దివిటిపల్లి వద్ద 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా అమరరాజా కంపెనీ బ్యాటరీ ఇండస్ట్రీ ఏర్పాటు చేయనున్నదని మంత్రి తెలిపారు. యువతకు ఇక్కడే ఉపాధి కల్పించి వారు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో వైద్యం అందక ఏ ఒక్కరు మరణించరాదని, అనారోగ్యంతో బాధపడే వారికి, పేద ప్రజలందరికి వారి ఆరోగ్యం కోసం ఎల్ఓసిలు, ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. పాత కలెక్టరేట్ స్థానంలో వందల కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, వచ్చే సంవత్సరం నాటికి భవనాలు పూర్తవుతాయని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చినట్లుగా పక్క రాష్ట్రాలలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, రైతుబంధు వంటి పథకాలు ఏవి లేవని అన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీరు, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, పెన్షన్లు, ఆసుపత్రి సౌకర్యాలు కావాలని, వాటన్నింటిని కల్పించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నామని అన్నారు. 8 సంవత్సరాలకు పూర్వం మహబూబ్‌నగర్ జిల్లా ఎలా ఉందో ఇప్పుడెలా ఉందో ప్రజలు బేరీజు చేసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని సమాంతరంగా అభివృద్ధి చేస్తామని పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కారణంగా భూములు, భవనాలు, స్థలాల ధరలు పెరిగాయని, మహబూబ్‌నగర్‌ను మరింత అభివృద్ధిచేసి అందరికి ఇక్కడే ఉపాధి కల్పించి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ మహబూబ్‌నగర్ దశాదిశ మారుస్తామన్నారు. పేద ప్రజల సంక్షేమ పథకాల అమలుకు ఎవరైనా అడ్డుపడిన ఆటంకాలు కల్పించిన ఊరుకోమని మంత్రి హెచ్చరించారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు, రైతుబంధు జిల్లా ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షులు రాజేష్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ పార్థసారథి, కౌన్సిలర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి..

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్**



**అమరచింత,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధరలపై సమగ్ర చట్టం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో జీ.ఎస్.గోపి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులు నిలిపి వేశారని ఉపాధి హామీ కూలీలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఉపాధిహామీ పనులు చేపట్టి ఏడాదికి 200 రోజులు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 29,30,31 మూడు రోజుల పాటు ఖమ్మంలో జరుగుతాయని ఈ మహాసభలకు వ్యవసాయ కార్మికులు భారీగా తరలిరావాలపి ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సతీష్, షేక్‌పాష, జనార్దన్, బి.విష్ణు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు..



**అమరచింత,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఎస్‌వీఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహ్మద్ ఇస్మాయిల్ ఎస్‌వీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు నాగిరెడ్డి విద్యార్థికి 5 మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థితో 100 గుంజీలు తీయించడం వల్ల అపస్మారక స్థితిలో పడిపోయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి విద్యార్థికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ మాట్లాడుతూ ఎస్‌వీఎస్ పాఠశాల, ఉపాధ్యాయులు నాగిరెడ్డికి 5 మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థిపై ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థి అనారోగ్యానికి గురైయ్యాడని విద్యార్థితో 100 గుంజీలు తీయించిన ఉపాధ్యాయుని తొలగించాలని విద్యార్థి కుటుంబానికి ఎస్‌వీఎస్ పాఠశాల యాజమాన్యం వైద్య ఖర్చులు భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్‌వీఎస్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థి వైద్య ఖర్చులు భరిస్తామని ఎస్‌వీఎస్ పాఠశాల యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## నేడు బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ వనపర్తి జిల్లా పదాధికారుల సమావేశం జిల్లా అధ్యక్షులు డా.ఎ.రాజవర్దన్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఉదయం 10గంటలకు లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జిల్లా ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ హాజరుకానున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ, ధరణి పోర్టల్‌పై ఈనెల 27న నిర్వహించబోయే ఆందోళనలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలకు సంబందించి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా పదాధికారుల క్షేత్రస్థాయిలో చేపట్టబోయే కార్యక్రమాలకు రూపకల్పన చేయించడం జరుగుతుందని జిల్లాపదాధికారుల సమావేశానికి హాజరుకావలసిన ప్రతి ఒక్క నాయకుడు విజయవంతం చేయాలని కోరారు.

## విద్యారంగంలో వనపర్తి జిల్లా అగ్రగామిగా నిలుస్తుంది..

**నేడు వివిధ శాఖల మంత్రులచే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిర్వహణ..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా విద్యారంగంలో అగ్రగామిగా నిలుస్తుందని, ప్రభుత్వం కృషితో విద్యాసంస్థలు నేడు వివిధ శాఖల మంత్రులచే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10గంటలకు జేఎన్‌టీయు కళాశాల, పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల భవనం, ఉదయం 11గంటలకు ఐటీఐ కళాశాల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 11.15లకు జేఎన్టీయు వసతి గృహానికి శంకుస్థాపన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు బీసీ రెసిడెన్షియల్ మహిళ వ్యవసాయ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన సూచించారు. అనంతరం మధ్యాహ్నం 12.30గంటలకు పెద్దగూడెం ఎక్స్ రోడ్డు వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కార్మిక, ఉపాధిశాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, ఉన్నతాధికారులు బి.వెంకటేశం, హనుమంతు, కె.జోడంగో, కట్ట నరసింహారెడ్డి, జేఎన్టీయు కళాశాల వైస్ ఛాన్సర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, తదితరులు పాల్గొంటారని మంత్రి వివరించారు.

## మన్నె వెంకట్‌రామ్‌రెడ్డి మృతికి శ్రద్ధాంజలి

**ఘటించిన టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి**



**రాజాపూర్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె వెంకట్‌రామ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నవాబ్‌పేట మండలం గురుకుంట గ్రామంలో వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో రాజాపూర్ జడ్పీటిసి మోహన్‌నాయక్, తిర్మలాపూర్ ఉపసర్పంచ్ శంకర్‌నాయక్, నాన్‌చెరువు తండా ఉపసర్పంచ్ పాండునాయక్, ఎఎంసి డైరెక్టర్ తిరుపతయ్య, మాజీ ఎఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, వెంకటయ్యగౌడ్, టిఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, మహేష్‌గౌడ్, రాంలాల్, భాస్కర్, సతీష్‌నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడకూతురు పెళ్లికి అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలోని చొక్కంపేట గ్రామానికి చెందిన తోకల జంగయ్య కుమార్తె శిరీష వివాహానికి రూ. 10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, కో ఆప్షన్ అజీమొద్దిన్, బిఆర్ఎస్ యూత్‌వింగ్ మండల అధ్యక్షులు బంగారివెంకటేష్,కొత్రతండా ఉపసర్పంచ్ రాజునాయక్,వార్డుమెంబర్స్ మంచాల నర్సింహులు, మంచాల జ్యోతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతయ్య, మంచాల రాజు, మంచాల మల్లేష్, దొప్ప కేశవ్, నరిగే యాదయ్య, యాదయ్య, మండ్ల చెన్నయ్య, కుమ్మరి రాజు, ప్రేమ్ కుమార్, నర్సింహులు, సురేష్, చెన్నయ్య, నరసింహులు, కుమార్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్టిరోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్



**వెల్దండ,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరుమాళ్ల గన్నెబాగు తండాలలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**జర్నలిస్టు మల్లేష్‌ను పరామర్శించిన రాఘవేందర్‌రెడ్డి...**

మండల పరిధిలోని కొత్ర గ్రామానికి చెందిన జర్నలిస్టు మల్లేష్ ఇటీవల కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మల్లేష్ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో మారుమోగిన అయ్యప్ప శరణుఘోష..!

- వైభవంగా పందళ బాలుని పదునెట్టాంబడి సామూహికపడిపూజ
- భక్తిపారవశ్యంతో తన్మయం చెందిన అయ్యప్పభక్తులు
- పూజకు హాజరైన యంపీపీ



పూల అలంకరణలో శివలింగం



దైవగీతాలను అలపిస్తున్న గురుస్వామి



పూజలో పడిమెట్ల దీపాలను వెలిగిస్తున్న అయ్యప్పస్వాములు

**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం అయ్యప్ప శరణుఘోష మారుమోగిపోయింది. స్థానిక కురుమవాడలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో పందళ బాలుని పదునెట్టాంబడి అయ్యప్పస్వామి సామూహికపడిపూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్థానిక కురుమవాడలో అయ్యప్పస్వామి సామూహికపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగం గానే ఈ పందళ బాలుని పదునెట్టాంబడి అయ్యప్పస్వామి సామూహికపడిపూజ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. గురుస్వామి కరణంరాజుస్వామి ఆధ్వరంలో ఈ పూజను కన్నుల పండువలా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకు శ్రీకారం చుట్టారు. అనంతరం 18 పడిమెట్లను కూడ వివిద రకాల పూలతో పాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అశేష భక్తజనా వళి తిలకిస్తుండగా,అయ్యప్పభక్తుల హరినామశ్చరణల మద్య నిర్వహించారు. దీంతో పూజా ప్రాంత ంలో పవిత్రవాతావరణం నెలకొంది.

**అభిషేకప్రియుడికి వివిధ రకాల అభిషేకాలు..**

అయ్యప్పస్వామి పూజలో తేనె,పెరుగు,పంచామృతం,కుంకుమ, పసుపు,చక్కెర,పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేక ప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో శరణుఘోషతో పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు అలపిస్తూ అయ్యప్ప స్వాములు పూజలో లీనమై తన్మయ ం చెందారు. పూజా మండపా న్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.



దేవరకద్రలో అయ్యప్పస్వామి పడిపూజకు హాజరైన అయ్యప్ప స్వాములు

ఈ పూజలో పట్టణానికి చెందిన అయ్యప్పస్వాములతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్పభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం అయ్యప్పభక్తులకు అన్నసంతర్పణ(భిక్ష) కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పూలతో శివలింగం అలంకరణ..**

దేవరకద్రలో జరిగిన అయ్యప్పస్వామి సామూహికపూజలో శివలంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా శివలింగాన్ని రకరకాల పూలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే స్వామి పూజా మండపాన్ని కూడ సరా ్వంగ సుందరంగా ముస్తాబుచేశారు. దీనికి వివిధ రకాల పూలను వాడారు.

**హాజరైన యంపీపీ..**

దేవరకద్రలో ఆదివారం జరిగిన పందళ బాలుని పదునెట్టాంబడి అయ్యప్పస్వామి సామూహికపడిపూజ కార్యక్రమాన్ని యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ హాజరయ్యారు. అలాగే టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,కొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణ మహిళలు,యువకులు,చిన్నారులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## కార్మిక చట్టాల అమలుకోసం ఉద్యమించండి..

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారావు**



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబరు 18 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు కార్మిక అమలు కోసం ఉద్యమించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరుగుతున్న సిఐటియు కార్యాలయంలో జరుగుతున్న సిఐటియు రెండో మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కార్మికుల హక్కులు కాలరాసే విధంగా కార్మిక చట్టాలను మార్చి కార్మిక ఉద్యమాలను రైతులు రైతాంగ వ్యతిరేక చట్టాలు మార్చి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అవహేళన చేస్తూ కార్మిక ఉద్యమాలను కార్మిక నాయకులను చులకన భావంతో చూస్తుందని ఆయన అన్నారు. మరోవైపు స్కీం వర్కర్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ గ్రామ పంచాయతీ మున్సిపల్ ఆశ, అంగన్‌వాడి మధ్యాహ్న భోజనం, ఐకెపి, విఓఎ, హమాలీ, ట్రాన్స్‌పోర్టు రంగాలను పని చేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వారిని తీవ్రమైన ఇబ్బందులకు ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు రాజీలేని పోరాటం చేయాలని ఆయన కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన క్యాదర్శి ఆర్. శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, పొదిల రామయ్య, జిల్లాసహాయ కార్యదర్శి ఈశ్వర్, మల్లేష్, కొంపల్లి అశోక్, దశరథం, మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఫసియొద్దిన్, ఐకెపి విఓఎ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్, ఆశా వర్కర్స్ జిల్లాప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, అంగన్‌వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ,శివరాములు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జన్ధాన్‌రెడ్డి**



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబరు 18 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో ఆదివారం తిమ్మాజిపేట మండలంలోని, తిమ్మాజిపేట గ్రామానికి చెందిన యాదవ సోదరులు అధ్యక్షులు మేకల శేఖర్,శివ, తిరుమలేష్, నాగరాజు, సునిల్, శివ తోపాటు పలువురు బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డమీది శ్రీరామ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్, పర్వ, శ్రీను, కిరణ్, మధు, రవి ముదిరాజ్ సంఘం యువజన నాయకులు, సోదరులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అవి పకడ్బం దీగా అమలు చేస్తుందని, అలాగే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో అభివృద్ధి..! మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మొదటి పేజీ తరువాయి భాగం...**

తర్వాత ఎంతో గుర్తింపు వచ్చిందని, త్వరలోనే 16 కోర్టు భవనాలతో బండమీదిపల్లి సమీపంలో అతిపెద్ద కోర్టును నిర్మించనున్నామని మంత్రి వెల్లడించారు. బైపాస్ రహదారి కూడా ఇదివరకే నిర్మించినందున బండమీదిపల్లి నుండి ఐటిపార్కు వెళ్లేందుకు ఎంతో సులువుగా ఉందని, విశ్వవిద్యాలయం, కోర్టు బైపాస్ రహదారి నిర్మాణాల వల్ల ఇక్కడి భవనాలకు, భూములకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. అదేవిధంగా బండమీదిపల్లి నుండి హన్వాడ వరకు బైపాస్ రహదారి రానున్నందున హన్వాడలో చేపట్టనున్న ఫుడ్‌పార్కులో ఉద్యోగాలు నిర్వహించుకుని కేవలం 10 నిమిషాల్లో ఇక్కడికి రావచ్చని, ఈ సౌకర్యాలు అన్నింటి వల్ల యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కలుగుతుందని మంత్రి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని యువతకు ఉన్నచోటనే ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పట్టణం నలువైపులా అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. యువత బాగా చదువుకోవాలని, ఉన్న అర్హతలతో స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని మంత్రి ఆకాంక్షించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎల్‌బి. లక్ష్మికాంత్ రాథోడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ పిండి పవన్‌కుమార్, ఓఎస్‌డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపల్ కిషోర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఇంజనీర్లు, రాములు, కౌన్సిలర్ విజయలక్ష్మిదేవి తదితరులు ఉన్నారు.

## మిల్లర్ల మాయాజాలం..

**మొదటి పేజీ తరువాయి భాగం...**



రేషన్ బియ్యాన్ని అన్‌లోడ్ చేస్తున్న మిల్లు యాజమాన్యం

ఇచ్చిన వరి ధాన్యాన్ని అమ్మేసి లక్షలు కోట్లల్లో చేతులు మారుస్తున్నారు. మిల్లర్లు ఆంధ్ర నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఈ ఉదంతం వనపర్తి జిల్లాలో ఆదివారం వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా గంటసాల పట్టణానికి చెందిన లక్ష్మీ ట్రేడర్స్ నుండి ఫోర్ట్ ఫైడ్ రైస్ 290 క్వింటాళ్ల లోడ్ తో వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ వెనకభాగంలో ఉన్న వాసవి రైస్‌మిల్లుకు ఏపీ 33 యుడీ 3599 నెంబర్ గల లారీ లో అక్రమంగా తరలించి మిల్లులో దించుతుండగా వనపర్తి పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి, ఏఎస్ఐ మణ్యాపు రెడ్డి, ఎన్ఫోర్‌మెంట్ డీటీ ఫరిదా బేగం అదుపులోకి తీసుకొని మిల్లు యాజమాని బానూరు నాగేంద్రం, లారీ ఓనర్, డ్రైవర్ లపై కేసు నమోదు చేసి లారీ, మిల్లును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా లోకీ పెద్దఎత్తున ఆంధ్ర నుండి, హైదరాబాద్ నుండి రీస్లైకింగ్ రేషన్ బియ్యం అక్రంగా రవాణా జరుగుతుంది. ఈ అక్రమ రవాణా చేసిన రేషన్ బియ్యాన్ని జిల్లాలోని కొన్ని రైస్ మిల్లుల యాజమానులు వాటికి మిల్లు స్టిక్కర్లు వేసి సీఎంఆర్ కు అంటకడుతున్నారు.



వనపర్తి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంటసాల పట్టణం లక్ష్మీ ట్రేడర్స్ రైస్‌మిల్ స్టిక్కర్స్

**దివంగత మన్నె వెంకట్రాంరెడ్డి మృతి పట్ల**

## సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మన్నె జీవన్‌రెడ్డిలను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**రాజాపూర్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాసరెడ్డి సోదరుడు, టిటిడి బోర్డు మెంబర్ మన్నె జీవన్‌రెడ్డి తండ్రి మన్నె వెంకట్ రాంరెడ్డి మృతి పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం నవాబ్‌పేట మండల ప్రజాప్రతినిధులతో కలిసి గురుకుంటలోని వారి స్వగృహానికి చేరుకుని దివంగత మన్నె వెంకట్‌రాంరెడ్డి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మన్నె జీవన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు.

## నేడు డీసీసీ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టనున్న మదుసూధన్‌రెడ్డి



**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** జిల్లా డిసీసీ అధ్యక్షుడిగా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన జి.మదుసూధన్‌రెడ్డి(జియంఆర్) సోమవారం పదవిబాధ్యలు చేపట్టనున్నారు. పాలమూరు జిల్లా డిసిసి అధ్యక్షుడిగా టీపీసీసీ కార్యదర్శిగా ఉన్న దేవరకద్ర నాయోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలం దమగ్నపూర్‌కు చెందిన జి.మదుసూదన్‌రెడ్డిను పార్టీ అదిష్టానం ఖరారు చేసిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా జి.మదుసూధన్‌రెడ్డి మహబూబ్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10లకు పదవిబాధ్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి పాలమూర్ జిల్లాకు చెందిన మహబూబ్‌నగర్,దేవరకద్ర,జడ్చర్ల నియోజకవర్గాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ ముఖ్య నాయకులు,బ్లాక్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు,మండల కాంగ్రేస్ అధ్యక్షులు,వివిద గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు,పార్టీ అనుబంద సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని మదుసూధన్‌రెడ్డి కోరారు.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ..

**మొదటి పేజీ తరువాయి భాగం...**



మన్యంకొండలో తిరుచ్చి సేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చి సేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య,పాలక మండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానం దచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## దేశంలో రైతు ప్రభుత్వం అధికారంలోకి రావాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**



బాధ్యతలు స్వీకరిస్తున్న పలుస రమేష్ గౌడ్

అత్యధికంగా డిమాండ్ ఉందని, అంతర్జాతీయ మార్కెట్‌లో ఇక్కడి పల్లీకి పెద్దమొత్తంలో డిమాండ్ ఉందని అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని పాలకమండలి రైతుల పక్షాన నిలిచి సమస్యలు పరిష్కరించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మెన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా టీఆర్ఎస్ శిక్షణ శిబిరాల చైర్మెన్ పురుషోత్తం రెడ్డి, తదితరులు ఉన్నారు.



కమిటీ నూతన పాలకవర్గానికి అభినందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# తండాల అభివృద్ధి సీఎం కెసిఆర్‌తోనే సాధ్యం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- సేవాలాల్, మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే
- కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,డిసెంబరు 18 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో కెటిదొడ్డి మండల పరిధిలోని తోలతండా గ్రామానికి చెందిన దేవాలయంలో సేవాలాల్ మహరాజ్, మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. సేవాలాల్ మహరాజ్, మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని సేవాలాల్ మహరాజ్‌ను దర్శించుకోవడం జరిగింది. తోటతండా గ్రామంలో కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు, పాలకులు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని కేవలం తండాలోని ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు, సంక్షేమ పథకాలు చిట్టచివరి ప్రాంతాలుగా ఉన్న తండాలో కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంజూరుకావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు లబ్దిపొందడం జరుగుతుందని, అదేవిధంగా తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి గ్రామంలోని తండా నాయకులు గ్రామ పంచాయతీ గ్రామ తండా రాజ్యం సీఎం కెసిఆర్ అని గర్వంగా చెప్పారన్నారు. గతంలో రైతులు వ్యవసాయ పనులు లేక బొంబాయి, కర్ణాటక, మహారాష్ట్రం ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో నేడు కెసిఆర్ నాయకత్వంలో రైతులకోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి రైతుబంధు, రైతుభీమా అదేవిధంగా పుష్కలంగా నీరు రెండు పంటలకు చివరిఆయకట్టు వరకు అందించడంజరుగుతుందన్నారు. ప్రతిఒక్క రైతు ఆర్థికంగా ఎదగడం జరుగుతుందని రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడు ఇలాంటి దేవాలయాల ఏర్పాటులో ఆర్థిక సాయంలో భాగస్వాములై సేవా కార్యక్రమాలు చేయాలని ధైర్యంతో ముందుకు రావడం జరుగుతుందన్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని ప్రజలందరు ఎంతో భక్తి శ్రద్ధలతో సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టను ఏర్పాటుకు కలిసికట్టుగా కృషి చేశారని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం, తండా, రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతోనిండునూరేళ్ల జీవించాలని కోరుకున్నానన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్,వైస్ ఎంపిపిహామకృష్ణనాయుడు, సర్పంచ్‌జమున, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, చక్రధర్‌రావు, గోపాల్‌రెడ్డి, యుగంధర్,వెంకటేష్‌గౌడ్, తండా, గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరిస్తాం

- మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు
- మార్కెట్ కమిటీలో మండలానికి చెందిన ముగ్గురికి చోటు

**ఖిల్లాగణపురం,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసికొలువు తీరింది. గణపురం మండల పరిధిలోని ముగ్గురు బీఆర్ఎస్ నాయకులకు మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చోటు లభించింది. మండల పరిధిలోని సోళీపూర్ గ్రామానికి చెందిన తీనేటి బాలీశ్వర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా, వెంకటంపల్లి గ్రామానికి చెందిన చీపుర్ల శ్యాంసుందర్ రెడ్డి, జలాఘణపురం మండల కేంద్రానికి చెందిన దవఖానా సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. మార్కెట్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు కొనుగోలు చేసే ట్రేడర్స్ వారికి అనుసంధానంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన పాలకవర్గం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ కు దాన్యాన్ని తరలించే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో వైస్ చైర్మెన్ గా, డైరెక్టర్లుగా అవకాశం కల్పించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకంతో వ్యవసాయం మార్కెట్ కమిటీలో స్థానం కల్పించిన మంత్రికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జడ్పీటీసీ సామ్యానాయక్, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, సర్పంచులు సతీష్, రామ్‌రెడ్డి, శ్రీను నాయక్, టీఆర్ఎస్ నాయకులు ఎస్వి రమేష్, సాయిలు, రామాంజనేయులు, వెంకటేష్, రంజిత్ రెడ్డి, కృష్ణయ్య, నందు, యాదవులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలో ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను అభినందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు పొంచి ఉన్న ప్రమాదం


ప్రమాదం పొంచి ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్, పిల్లర్లలో ఇనుప చువ్వలు తేలిన దృశ్యం

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో ఉన్న 40వేల లీటర్ల మంచినీటి కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి మంచినీటి సరఫరా చేస్తున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పిల్లర్లు శిథిలమై ఇనుప చూవ్వలు తేలి ఉండడంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వారు ట్యాంకుతో ఎలాంటి ప్రమాదం పొంచి వస్తుందోనని భయపడుతూ ఇండ్లలో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సమస్య గురించి పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు తెలిపారు. శిథిలావస్థకు చేరిన ట్యాంకును మరమ్మత్తులు చేయకుంటే ఓవర్ హెడ్ ట్యాంక్ కూలిపోయే ప్రమాదం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే స్పందించి ఓవర్‌హెడ్ ట్యాంకులు మరమ్మత్తులు చేసి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఎంపి సోదరుడికి నేతల నివాళి

**దేవరకద్ర,డిసెంబరు 18 ప్రభాతవార్త:** ఎంపి మన్నెశ్రీనివాస్‌రెడ్డి సోదరుడు మన్నె వెంకట్రామిరెడ్డికి ఆదివారం టిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఇటీవల ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు మన్నె వెంకట్రామిరెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నేతలు ఆయనస్వగృహానికి వెళ్లి ఎంపి సోదరుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు కబీర్, నాయకులు అశోక్‌గౌడ్, బస్వాయపల్లి సర్పంచ్ సుజాత శ్రీనివాస్, మొగులయ్య, రాజు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎంపి సోదరుడికి నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ నేతలు

# వేద భూమిలో మాంసం తినడం ఆటవీక చర్య

- ఆధ్యాత్మికతలో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న భారతదేశం
- పత్రీజీ చైతన్య రథయాత్ర నిర్వాహకులు దాట్లరాయ జగపతిరాజు

**పెద్దమందడి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** భారతదేశం లాంటి సాంస్కృతి సంప్రదాయం కలిగిన వేద భూమిలో మాంసం తినడం ఆటవిక చర్య అని పత్రీజీ చైతన్య రథయాత్ర నిర్వాహకులు దాట్లరాయ జగపతిరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జగత్పల్లి గ్రామంలో పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతలో ప్రపంచానికే భారతదేశం ఆదర్శంగా నిలుస్తుందని గతంలో అడవుల్లో ఆహారం లేని సమయంలో జంతువులను వేటాడి ఆహారంగా తినే అలవాటు ఉండేదని నాగరికతను తెలుసుకున్న తరువా తకూడా మానవుడు జీవ హింస చేయడం మానవ ధర్మానికి విరుద్ధమని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలన్నింటికీ భారతదేశం ఆధ్యాత్మికతలో మార్గదర్శకత్వం వహిస్తుందని మానవుడు మాంసాహారం మానేసి సాటి జీవిని ప్రేమించాలని ఆయన పిలుపునిచ్చారు. యోగ భూమిలో ధ్యానం చేయడం ప్రతి మానవుడు అలవాటు చేసుకోవాలని శాఖాహారిగా మారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిత్యం యోగ, ధ్యానం అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు ద్యానులు శాఖాహారులు సంయుక్తంగా గ్రామంలో పెద్దఎత్తున మాంసాహారం వద్దు, శాఖాహారం ముద్దు అంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.ఆర్ ప్రేమయ్య, బంగ్లా ఆంజనేయులు రెడ్డి, జగత్పల్లి మాస్టర్ సుఖేందర్ రెడ్డి, సర్పంచ్ అనంతమ్మ,ఎంపీటీసీ, ఉసర్పంచ్ భాస్కర్, పాండురంగయ్య, కొండయ్య, అరుణ, పద్మ, జ్యోతి, లావణ్య, సురేష్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.


జగత్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పత్రీజీ చైతన్య రథయాత్ర నిర్వాహకులు

# వీఓఏల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

- మహబూబ్‌నగర్ జిల్లా ఐకెపీ వీఓఏల సంఘం అధ్యక్షులు ఎం.శ్రీధర్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా ఐకేపీ వీఓఏ ల సంఘం అధ్యక్షునిగా అడ్డాకుల మండలం బలీద్‌పల్లి గ్రామానికి చెందిన ఎం.శ్రీధర్ ఎన్నికయ్యారు. మూసపేట మండల కేంద్రం నుండి ఆదర్శ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా టీఆర్ఎస్ కేవీ, ఐకేపీ, వీఓఏ ల యూనియన్ జిలాంల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ టీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ఎల్.రూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శి జి.మచ్చుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి మొహినుద్దీన్, ముఖ్య అతిథులుగా మాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వీఓఏలు శ్రీధర్‌ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా హనువాడ అధ్యక్షురాలు రజిత, కోశాధి కారిగా మూసాపేట అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షులుగా కోయిలకొండ మండలం అధ్యక్షుడు నరసింహారెడ్డి , సహాయ కార్య దర్శిగా సీసీ కుంట మండల వీఓఏల అధ్య క్షురాలు కృష్ణవేణిలను కమిటీ కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో జిల్లాలోని వీఓఏల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.


జిల్లా వీఓఏల సంఘం అధ్యక్షునిగా ఎం.శ్రీధర్

# కేసీఆర్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

- బీఆర్ఎస్ మండల సమన్వయకర్త ఆర్.పృథ్వీరాజ్

**శ్రీరంగాపురం,డిసెంబర్18 ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో సర్వవర్గ సామూహిక భవనాలు (ఫంక్షన్‌హాల్) నిర్మాస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో మొదటి దపలో ఏడు మండలాల్లో రూ.75లక్షల చొప్పున వ్యయంతో నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అన్ని వర్గాల ప్రజల మధ్య సఖ్యత ఉండాలన్నది కేసీఆర్ ఆలోచన అని నిరంజన్ రెడ్డి గతంలోనే ఈ సామూహిక భవనాలకు భూమి చేశారు. శ్రీరంగాపురం మండలంలో రూ.75లక్షలతో నిర్మించే సర్వవర్గ సామూహిక భవనానికి ఆదివారం స్లాబ్ వేయడం జరిగింది. కాంట్రాక్టర్ మోడల తిరుపతయ్య సాగర్ తో కలిసి బీఆర్ఎస్ మండల సమన్వయకర్త ఆర్.పృధ్వీరాజ్ దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల శుభకార్యాలకు ఫంక్షన్‌హాల్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సర్వముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.


స్లాబు పనులు పర్యవేక్షిస్తున్న ఆర్.పృథ్వీరాజ్, కాంట్రాక్టర్ మోడల తిరుపతయ్య సాగర్

## అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి,డిసెంబరు18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆది వారం పరిశీలించారు. ఈ సందర్భంగా రూ.50 లక్షల ప్రొసీడింగ్‌ను ఎమ్మెల్యే కాలనీ వాసులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్‌ఎడ్మసత్యం, కౌన్సిలర్లు గోరటి శ్రీను, సూర్యప్రకాష్, మనోహర్‌రెడ్డి, ఎంపిపి మనోహర్, వైస్ ఎంపిపి గోవర్ధన్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనులు పాల్గొన్నారు.

## సేవాలాల్, మారెమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు


బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణను సన్మానిస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి,డిసెంబరు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోటతండాలోని సేవాలాల్,మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు జాతీయ ఉపాధ్యక్షురాలు డికెఅరుణ హాజరయ్యారు. కార్యక్రమంలో గద్వాల మాజీ మార్కెట్ ఛైర్మన్లు నందిన్నె ప్రకాష్‌రావు, గడ్డం కృష్ణారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి,హన్మిరెడ్డి, కెటిదొడ్డి మండలఅధ్యక్షుడు మహానందిరెడ్డి,నాయకులు వాచ్యానాయక్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకుందాం: సర్పంచ్


పారిశుద్ధ్యపనులను పరిశీలిస్తున్న సర్పంచ్

**వెల్దండ,డిసెంబరు 18 ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని టిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు, వెల్దండగ్రామ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ గ్రామంలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ద్వారా చెత్తను సేకరిస్తున్నామని ప్రతి ఒక్కరు తమ ఇంటిలోని చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిరంజన్, ఎంపిటిసి జ్యోతి నిరంజన్ తదితరులు ఉన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే


శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు

**కెటిదొడ్డి,డిసెంబరు 18 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి, గట్టు మండలాలలో పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా గట్టుమండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి మనవరాలు నామకరణ మహోత్సవానికి ఎమ్మెల్యే దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గట్టు మండల పార్టీయూత్ అధ్యక్షుడు సంతోష్ కుమారుడి నామకరణ మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. కెటిదొడ్డి మండలం పరిధిలోని చింతలకుంట నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే మాచర్ల గ్రామంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు సురేష్ కుమార్తె ఎంగేజ్‌మెంట్‌లో హాజరైకాబోయే వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో రూ.41లక్షలు మంజూరు


మంత్రిని సన్మానిస్తున్న సర్పంచ్ సత్యం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నవీన్‌రెడ్డి

**శ్రీరంగాపురం,డిసెంబర్18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామ వీర సముద్రం చెరువుకట్ట అలుగు దగ్గర రూ.41లక్షలతో 2 కల్వేట్లకు నిధులు మంజూరు చేసినందుకు గాను ఎల్లవేళలా తాటిపాముల గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రికి ఆదివారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే గ్రామస్తుల తరుపున ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నవీన్ రెడ్డి, గౌనికాడి సత్యం యాదవ్ పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మంద

**ఇటిక్యాల,డిసెంబరు 18 ప్రభాతవార్త :** పల్లెపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్‌నాయకులు శంకర్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ఢిల్లీలో అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. వీరివెంట సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గిడ్డారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ప్రహ్లాద్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయరాముడు, బలరాముడు, దానం తదితరులు పాల్గొన్నారు.


నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మందజగన్నాథం

## అందరికి ఆదర్శం మాన్యశ్రీ రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్: పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి



**గండీడ్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండలం, చౌదర్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి మంద కృష్ణ మాదిగతో కలిసి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అలాగే విగ్రహం అభివృద్ధి కోసం తన సొంత నిధులు రూ. 50 వేలు అందిం చడం జరిగింది. కార్యక్రమంలో వివిధ సంఘాలనాయకులు, బహుజనవాదులు, అంబేద్కర్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదాన శిబిరాన్ని సందర్శించిన మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** పురావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రేడియంట్ స్కూల్ అధినేత మధుకర్ స్వామి 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం-స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిలాకల రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్ ఒక ప్రకటనల ద్వారా తెలిపారు. రకతదాన శిబిరాన్ని ప్రారంభించగా, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి, రక్తదాతలను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఈటీ మురళీకృష్ణ 39వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధుకర్ స్వామి, రెడ్‌క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్, వైస్ చైర్మెన్ కలాంపాష, రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, రక్తనిధి కేంద్ర సాంకేతిక నిపేణులు లక్ష్మీపతి, సంతోష్ కుమార్, స్టాఫ్ నర్సు ఎం.లక్ష్మీ, ఫిరోజ్, కార్తిక్, రమేష్, ఇఫ్తేకర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలో జరిగిన శుభకార్యాల్లో ఆదివారవ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బాదం సరోజిని ఫంక్షన్‌హాల్ లో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్ కుమారుడు రాఘవేందర్ గౌడ్, అలేఖ్య వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. షాపూర్ గ్రామంలోని వడ్డె ఆంజనేయులు నూతన గృహప్రవేశంలో పాల్గొని పూజ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరంగౌడ సంఘం నాయకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, గౌడ సంఘం నాయకులు కృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, బుచ్చిబాబు గౌడ్, రామన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా జయంతి మాసాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక గ్రంథ ప్రచారం

**కొత్తకోట,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** గీతా జయంతి మాసాన్ని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథం హింసా ధర్మ ప్రచారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధనంద సేవాసమితి మండల కమిటీ అధ్యక్షులు విజయ్‌భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలో భారతదేశం నందు ఆత్మజ్ఞానులు సంపూర్ణంగా ఉండే వారని అన్నారు. ప్రపంచ జ్ఞానం కలిగిన వారిని ఇంకిత జ్ఞానం కలవారని చెప్పారు. ఇతర దేశాల్లో మన దేశాన్ని హిందుత్వమని బోధించు దేశంగా హిందు దేశమని పిలుస్తారని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాలను చదివితే ఆత్మజ్ఞానులు తెలుసుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలకృష్ణ, వేణుగోపాల్, వెంకటేష్, జయకృష్ణ, జహంగీర్, రాములు, శంకరమ్మ, లక్ష్మీ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చల్లా

**ఇటిక్యాల,డిసెంబరు 18 ప్రభాతవార్త:** మానవపాడు గ్రామానికి చెందిన చక్ర దామోదర్‌రెడ్డి కుమారుడు వివాహానికి బిఆర్ఎస్ పార్టీనేత, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కర్నూలు పట్టణంలో ఆత్మకూర్ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కుమారుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యే చల్లా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాక పెబ్బేరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి కుమారుడి వివాహానికి బుక్కాపురం గ్రామానికి చెందిన గజేందర్‌రెడ్డి కుమార్తె వివాహానికి చిన్నపోతులపాడు గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ కృష్ణయ్య తమ్ముడి కుమారుడి వివాహానికి అలంపూర్ బిఆర్ఎస్ పార్టీనేత, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా పలు గ్రామాలలోని పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ గజేంద్రరెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీఛైర్మన్ ఆంజనేయులుగౌడ్, శేశిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రవి, శ్యామ్‌రావు, షబ్బీర్, పరశురాం, గోపాల్,విజయ్ తదితరులు ఉన్నారు.

## ఏఎంసి డైరెక్టర్‌గా అల్లె తిరుపతయ్య

**రాజాపూర్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం శివారులోని పెద్దాయపల్లి రైతు వేదిక దగ్గర ఉమ్మడి బాలానగర్, రాజాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు ఎఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. లక్ష్మారెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. రాజాపూర్, బాలానగర్, జడ్చర్ల, మిడ్జిల్, నవాబ్‌పేట, ఊర్కొండపేట మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచ్ లు,ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, యువజన విభాగం నాయ కులు రైతు కమిటి సభ్యులు, కార్మిక విభాగం నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు, మహిళలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో ఎఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య

## నందిన్నెలో శ్రీశ్రీశ్రీ కనుకదాస్ భూమిపూజా కార్యక్రమం

**కెటిదొడ్డి,డిసెంబరు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనుకదాసు విగ్రహ ప్రతిష్ఠాపన కోసం భూమిపూజ జరిగింది. కార్యక్రమంలో నందిన్నె సర్పంచ్ చిన్నబీమరాయుడు, ఎంపిటిసి గీత తండ్రి సప్లైయర్ ఆంజనేయులు, కనకదాసు కమిటి సభ్యులు, గ్రామ కుర్వసంఘం పెద్దలు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా బట్టల పంపిణీ

**ఇటిక్యాల,డిసెంబరు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామ సర్పంచ్ వీరన్న క్రిస్మస్ పండగ సందర్భంగా వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు దాదాపు 120 మందికి ఉచితంగా తనసొంత డబ్బులతో బట్టలు కొనుగోలు చేసి ఆదివారం స్థానిక మన్నాచర్చి పాస్టర్ కృపాదానం, గ్రామ పెద్దల ఆద్వర్యంలో వారకి పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా నిరుపేదలకు తనవంతు సాయంగా సహకారం అందిస్తున్నామని ఇలాంటి సహాయ సహకారాలు మున్ముందు కొనసాగిస్తానని సర్పంచ్ వీరన్న తెలిపారు. సర్పంచ్ చేసిన సహాయాన్ని మరువమని వారికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. 120 మందికి ఉచితంగా క్రిస్మస్ పండగ సందర్భంగా బట్టలను పంపిణీ చేయడంతో చర్చి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ వీరన్నను ఆయన సతీమణిని గజమాలతో ఘనంగా సన్మానించారు.



# యేసు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి

● తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**కొత్తకోట,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సమాజ సేవ కోసం ఒకరికి ఒకరు సహకరించుకోవాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంబీ చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యేసుప్రభు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఎన్నో పోరాటాలు చేస్తేనే రాష్ట్రం సిద్దించిందని అన్నారు. దేశంలో ఉన్న రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మీ, దళితబంధు పథకాలు ప్రధానంగా నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచాయని అన్నారు. నియోజకవర్గంలో 11వేల మందికి షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, 8వేల మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 35వేల మందికి పంట పెట్టుబడి సహాయం, 47వేల మందికి పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అట్టి ప్రభుత్వానికి యేసుప్రభు దీవెనలు ఉండాలని అన్నారు. అంతకుముందు క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం పేదలకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు.

**సీసీ రోడ్డు పనులు ప్రారంభం:** పట్టణంలోని ఎంబీ చర్చి ఆవరణలో సమీపంలో సుమారుగా రూ.6 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు షెడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో ఓ చిన్నారి చేసిన నృత్యం చూపరులను ఆకట్టుకుంది. ఎమ్మెల్యే ఆ విద్యార్థిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుకేషిని, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్‌రెడ్డి, ఖాజామైనుద్దీన్, మిషేక్, బాల నారాయణ, సుభాష్, సుజాత, బాబు రెడ్డి, ప్రసన్న లక్ష్మీ, శ్రీనుజీ, వికాస్, చింటు, ప్రశాంత్, రవి కుమార్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



పేదలకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# రైతు సమైక్యతకు రైతు సంబరాలు దోహదం

- రైతురాజ్యం కెసిఆర్‌తోనే సాధ్యం
- దేశానికి అన్నం పెట్టేవాడు రైతు: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని అన్నదాత ఆత్మీయ సంబరాలు ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**మల్దకల్,డిసెంబరు 18 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండల కేంద్రంలోని కెసిఆర్ అన్నదాతల ఆత్మీ సంబరాలు సభా ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అన్నదాతల ఆత్మీయ సంబరాలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహించారు. ఎద్దులను బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే తిలకించారు. ఎమ్మెల్యే వృషభరాజుల యజమానులకు శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు కమిటి సభ్యులు శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు.ఒంగోలు జాతి వృషభరాజుల బల ప్రదర్శనగద్వాల జిల్లాలో మొట్టమొదటిసారిగా ఉత్తనూరు గ్రామంలో కీ.శే.లు తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రైతుల కోసం రైతు సంబరాలను జరపాలని ఆయన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో గ్రామ గ్రామాలలో బండలాగుడు పోటీలు నిర్వహించడం,ప్రతి సంవత్సరంఆనవాయితీగా జరుగుతుందన్నారు. రైతులు సంతోషంగా ఈ సంబరాలను జరుపుకోవడం జరు గుతుందని తెలిపారు. కీ.శే.తిరుమల్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రజా ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం



వృషభరాజుల బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నాలుగు రోజులుగా కొనసాగిన బండలాగుడు పోటీలు చివరిరోజు సీనియర్ విభాగంలో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే రూ. 2 లక్షల 70 వేల నగదు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ రైతుసంక్షేమమే ధ్యేయంగా రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు,సబ్సిడి ఫర్టిలైజర్,రైతు సమావేశం నిర్వహించడానికి రైతు వేదికలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎరువులు అందుబాటులో ఉంచి, వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. కరోనా సమయంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నడిగడ్డ ప్రాంతంలో రైతు సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, అంగరంగ వైభవంగా వేలాది మంది రైతులు సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. త్వరలోనే కోనసీమ మాదిరిగా గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతు బొంబాయి, మహారాష్ట్ర, కర్ణాటక చేస్తే ప్రాంతాలకు వెళ్లికూలీలు పనిచేసేవారు కానిప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ ప్రాంతాల నుండి తిరిగి వారి గ్రామాలలో వ్యవసాయ పనులు చేస్తూ ఇప్పుడు ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుంచికూలీలుగా ఈ ప్రాంతంలో పనిచేయడం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఆత్మీయ సంబరాలురైతులకు ప్రోత్సాహంగా ఉంటాయని తెలియజేశారు. ప్రతిఇంటి ముందు పశువులు లేకుంటే ఎన్ని ఆస్తులు న్నాఏం లాభమని అందుకే ప్రతి ఇంటి ముందు పశువులుండాలని సూచించారు. నేడు నడిగడ్డలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయన్నారు. కేంద్రప్రభుత్వం నూతన వ్యవసాయ చట్టం తీసుకువచ్చిందని, ఇటీవల కేంద్రం నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవడం జరిగింది. ప్రధాన మంత్రి రైతులకు క్షమాపణలు చెప్పారు. నల్ల చట్టాల ద్వారా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. గతంలో వ్యవసాయం అంటే దండగ అనేవారని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయం పండగ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రైతులకు మేలుచేసే విధంగా అనేక పథకాలు అమలు చేసి రైతన్నలకు అండగా నిలిచారని అన్నారు. సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జాతర సందర్భంగా జరుగుతున్న రైతుసంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పోటీలో గెలుపోటములు సహజమే అని నిరుత్సాహ పడకండి ఓటమి విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలోరాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపిలు రాజారెడ్డి,విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, ఆలయకమిటి ఛైర్మన్ ప్రహ్లాదరావు,కెటిదొడ్డిమండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, వివిధ గ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసిలు,సింగిల్ విండో డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేటు తప్పుగా ఉన్న 18 వాహనాలు సీజ్

### కోస్గిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాసులు

**నారాయణపేట,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** కోస్గి లో ఆదివారం సాయంత్రం డీఎస్పీ కె.సత్యనారాయణ ఆదేశాల మేరకు కోస్గి సీఐ పర్యవేక్షణలో కోస్గి ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 3పీసీఎస్, 1హెచ్‌జీఎస్ తో కోస్గి లో స్పెషల్ డ్రైవ్ చేసి నెంబర్ ప్లేట్ లేని పాల చలానాలు, పెండింగ్ లో ఉన్న, నెంబర్ ప్లేట్ తప్పుగా ఉన్నా 18 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సురెన్స్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని ఆయన సూచించారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని, ఇచ్చినచో రైడర్, ఓనర్ మీద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రాంగ్ రూటులో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు నమోదు చేస్తామని, వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలాన్స్‌లు విధిగా క్లియర్ చేసుకోవాలని లేనిచో వాహనాలను సీజ్ చేస్తామని, ఆటోలో పరిమితికి మించి ఎక్కించినచో కేసు నమోదు చేసిఆటో సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్, సీట్ బెల్టు ధరించాలని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

## గుంతలమయంగా ఉదండాపురం రోడ్డు

- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం
- 5 కి.మీ. దూరం పాడైపోయిన బిటి రోడ్డు
- నాలుగేళ్లుగా గుంతలలోనే ప్రయాణిస్తున్న వాహనదారులు వచ్చిన నిధులు మరో రోడ్డు నిర్మాణానికి మళ్లింపు?





ఉదండాపురం గ్రామ సమీపంలో లోతైన గుంతగా ఏర్పడిన బిటిరోడ్డు

**ఇటిక్యాల,డిసెంబరు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉదండాపురం గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు నాలుగేళ్ల కిందట పాడైపోగా మరమ్మతులు చేపట్టక పోవడంతో అడుగుకో గుంతలుగా మారిపోయింది. నాలుగేళ్లుగా పాడైపోయిన రహదారిపైనే జిల్లా కేంద్రానికి కర్నూలు, పెబ్బేరు వంటి ప్రాంతాలకు ప్రతినిత్యం ఇదే రోడ్డుపై ప్రయాణీకులు ప్రయాణిస్తుంటారు. గుంతలమయంగా బిటి రోడ్డు పాడైపోవడంతో ఆర్టీసిబస్సు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణీ కులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయా ణం చేస్తుంటారు. 2018 సంవత్సరంలో ఎన్నికల నోటిఫికేషన్ వారం రోజులు ముందు అప్పటి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బిటి రోడ్డు మరమ్మతుల పనుల కోసం 1 కోటి 55 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయగా 5సార్లు టెండర్లు పిలిచిన గుత్తేదారులు టెండర్లలో పాల్గొనకపోవడంతో టెండర్లు రద్దయ్యాయి. 2021 సంవత్సరంలో ప్రస్తుత ఎమ్మెల్యే అబ్రహం వచ్చినని నిధులను దారిమళ్లించి షాబాద్ నుండి చాగాపురం రోడ్డు పనులకు మళ్లించి టెండర్లు నిర్వహించారు. తిరిగి ఇదేరోడ్డుకు అధికారులు సిఆర్ఆర్ గ్రాంట్ కింద 1 కోటి 30 లక్షల రూపాయలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు. ప్రభుత్వం కూడా పాడైపోయిన రోడ్లను బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారం రోజుల క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. నాలుగేళ్లపాటు గుంతల మయంగా మారిన రోడ్డుపైనే వర్షాకాలంలో గుంతలు కనిపించక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేశామని ఇప్పుడైనా కనీసం ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని పాడైపోయిన ఉదండాపురం బిటి రోడ్డును కొత్తగా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, మండలవాసులు కోరుతున్నారు.